



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఆంధ్రప్రదేశ్



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 3, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-




# దుర్గగుడిలో ఫైళ్లు మాయం

అక్షర విజేత,విజయవాడ

ఇంద్రకీలాద్రిపై వేంచేసిన దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో అత్యంత కీలకమైన 8 ఫైళ్ళు గల్లంతయ్యాయి. గతంలో పని చేసిన ఈవోల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపణలు తెరమీదకు వచ్చాయి. మాయమైన ఫైళ్ల వ్యవహారంపై ఈవో, దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ సంబంధిత విభాగాల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఫైళ్లను ఈవో పరిశీలించారు. ఈ క్రమంలోనే ఫైళ్ల అదృశ్యం వెలుగులోకి వచ్చింది.కోర్టుకు వెళ్లిన ఉద్యోగుల సర్వీస్ సంబంధించిన కేసుల ఫైళ్లు గల్లంతు అయినట్లు గుర్తించారు. ఈ ఫైళ్ల ఆధారంగానే కోర్టు కేసుల్లో కౌంటర్ వేయడానికి అవకాశం ఉంటుంది. ఫైళ్లు కనిపించకపోవడంతో ఈవో వాటికి సంబంధించిన అధికారులను పిలిచి వివరాలు అడిగారు. ఉద్యోగులు సరైన సమాధానాలు చెప్పకుండా మౌనంగా ఉండిపోయారు.మాయమైన ఫైళ్ల గురించి గతంలో పనిచేసిన ఉద్యోగులు, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు సమాధానం చెప్పాలని ఈవో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

-మిగతా 2లో

# మేనల్లుడిని పార్టీ బాధ్యతల నుండి తొలగించిన మాయావతి



అక్షర విజేత, హైదరాబాద్:

బీఎస్పీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. పార్టీలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా అధినేత్రి మాయావతి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను బీఎస్పీలోని అన్ని పదవుల నుంచి తొలగించారు. అంతేకాదు సోదరుడు ఆనంద్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. బీఎస్పీ జాతీయ కోఆర్డినేటర్‌గా ఆనంద్ నియమిస్తూ మాయావతి ప్రకటించారు. ఆకాష్ తండ్రినే ఆనంద్. ప్రస్తుతం ఆయన పార్టీ ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఆనంద్‌తోపాటు ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ రామ్‌జీ గౌతమ్‌ను కొత్త జాతీయ స్థాయి సమన్వయకర్తలుగా నియమించారు.

# ఘోర ప్రమాదం..37 మంది దుర్మరణం



వివరాలు 2లో..

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

## బాధితులకు నిత్యవసర వస్తువులు, నగదును అందించిన ఎమ్మెల్యే అంజిబాబు



వివరాలు 2లో..

# ధరల మాయాజాలంలో పసుపు రైతన్నల విలవిల



- ధరల్లో అనిశ్చితి.. అరకొర అమ్మకాలు
- లియార్డ్‌కి రానున్న కొత్త పంటలి

అక్షర విజేత,దుగ్గిరాల

ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన పసుపు పంట అమ్మకాల్లో మందకోడి కనిపిస్తుంది.పసుపు పంట ధరలు రోజు రోజుకి తక్కువగా నమోదవుతున్న పరిస్థితి నెలకొంటుంది. రైతు సేవలో ముందుండే దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో పసుపు ధరలు తగ్గుదలగా నమోదు కావడం ఆందోళన కలిగిస్తున్నాయి.యార్డ్ కి కొత్త

-మిగతా 2లో

# రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులను గుర్తించి రికార్డులు ఆధునీకరించేందుకే రీసర్వే నిర్వహించటం జరిగింది

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...


వివరాలు 6లో..



# టన్నెల్‌లో కన్నీళ్లు

- ఎనిమిది మంది ఆనవాళ్లు గుర్తింపు
- మట్టి దిబ్బ కింద నలుగురు.. టన్నెల్ బోరింగ్ మిషన్ కింద మరో నలుగురు!

వివరాలు 2లో..



# దుర్గగుడిలో ఫైళ్లు మాయం

నిర్లక్ష్యం కారణంగానే.. ప్రస్తుతానికి హెడ్ ఆఫీసు నుంచి ఫైళ్లు తెప్పించుకుని కోర్టులో కౌంటర్ వేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఫైళ్లకు సంబంధించిన వివరాలను ఈవో, దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ ఉద్యోగులను అడగ్గా వారు పొంతన లేని సమాధానాలు చెప్పడంతోపాటు మౌనం దాల్చడంపట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పనిచేసిన ఈవోలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఫైళ్లు మాయమయ్యాయి. ఈ ఫైలింగ్ చేయకపోవడంవల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రస్తుత అధికారులు అంటున్నారు. ఈవో, దేవాదాయ శాఖ కమిషనర్ ఒకరే కావడంతో ఫైళ్ల గల్లంతు కు కారణమైనవారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

# మొక్కజొన్న పరిశ్రమల యజమానుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు

**అధికారుల పర్యవేక్షణ లోపం...**

**ఆగని ప్రమాదాలు....**



**అక్షరవిజేత., చింతలపూడి:**

చింతలపూడి నియోజకవర్గ వ్యాప్తంగా మొక్కజొన్న కంపెనీల నిర్వహణపై పలువురు విమర్శలు వెల్లుబుచ్చుతున్నారు. మొక్కజొన్న పరిశ్రమలు కనీసం రక్షణ చర్యలు కూడా తీసుకోకుండా కార్మికుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు ఉండవలసిన నియమ నిబంధనలు ఎవరు అమలు చేయడం లేదని ఇంత జరుగుతున్నా ఉన్నత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. గడచిన పది రోజుల్లోనే మొక్కజొన్న కంపెనీ లో పనిచేస్తున్న ఇద్దరు కార్మికులు ప్రమాదవశాత్తు మృత్యువాత పడ్డారు ఇంత జరుగుతున్న ఉన్నత అధికారులు కంపెనీలు పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కొందరు నాయకులు ప్రజలు బహాటంగా విమర్శిస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏ ఒక్క అధికారి కూడా ఇప్పటివరకు కంపెనీ యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు బాహతంగా విమర్శలు గుర్పిస్తున్నారు.

# ఘోర ప్రమాదం..

# 37 మంది దుర్మరణం



**అక్షర విజేత, హైదరాబాద్:**

బొలీవియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బస్సులు ఢీకొన్న ఘటనలో 37 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 39 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను దగ్గరలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. బస్సులలో ఒకటి ఎదురుగా ఉన్న లేన్ లోకి దూసుకెళ్లడం వల్లే ఎదురుగా ఉన్న బస్సు ఢీకొందని అధికారులు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఉప్పునీటి మైదానం అయిన సాలార్ డి ఉయునికి ప్రవేశ ద్వారంగా పిలువబడే ఉయుని ప్రతి సంవత్సరం వేలాది మంది పర్యాటకులను ఆకర్షిస్తుంది. పోటోసి డిపార్ట్‌మెంటల్ పోలీస్ కమాండ్ ప్రతినిధి మరణాలను ధృవీకరించారు. "ఈ ఘోర ప్రమాదం ఫలితంగా, ఉయుని పట్టణంలోని నాలుగు ఆసుపత్రులలో 39 మంది క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారు" అని ప్రతినిధి తెలిపారు.

# ఉత్తరాఖండ్‌లో మంచుచరియలు విరిగి పడిన ఘటన.. ఏడుగురు మృతి

**అక్షర విజేత, హైదరాబాద్:**



ఉత్తరాఖండ్‌లో మంచు చరియలు విరిగిపడి పలువురు మంచు కింద చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. మంచు కింద చిక్కుకుపోయిన వారిని రక్షించడానికి రెస్క్యూ టీం సహాయక చర్యలు ముమ్మరం చేసింది. ఇప్పటి వరకు 47 మందిని రక్షించగా మృతుల సంఖ్య ఏడుగురికి చేరుకుంది. దాదాపు ఏడు అడుగుల మేర మంచు పేరుకుపోవడంతో సహాయక చర్యలకు ఇబ్బందులు కలుగుతున్నాయి.

# ధరల మాయాజాలంలో పసుపు రైతన్నల విలవిల

పసుపుపంట వచ్చే సమయంలో గిట్టుబాటు ధరలేక అరకొరగా యార్డులో అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనేగాక దేశంలోని పసుపు మార్కెట్ యార్డుల్లో దుగ్గిరాల ప్రత్యేక గుర్తింపు ఉంది.అలాంటి యార్డులోనే ధరలు లేకపోవడం,అమ్మకాలు తగ్గడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్చి చివరి నాటికీ కొత్త పంట రానున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న పసుపు ధరలు ఒకింత ఆందోళన కలిగిస్తున్నాయి.

**ధరల్లో అనిచ్చితి.. అరకొర అమ్మకాలు**

పసుపు పంటకి మద్దతు ధర లేక ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైతులకి గత ఏడాదిలో కొంతమేర పసుపు ధరల్లో పెరుగుదల ఊరటనిస్తున్నాయి.పంట పెట్టుబడి రాకుండా నష్టాలతో పంటని సాగుచేస్తున్న పసుపు రైతుకు ధరలు కొంత ఉపశమనమిచ్చాయి అనుకున్న తరుణంలోనే ధరల్లో తగ్గుదల నెలకొంది.గత ఏడాది దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డ్ లో పసుపు ధరలు రూ.10 వేల నమోదుకావడంతో అన్నదాతలు పంటని అమ్ముకున్నారు.జూన్ నెల నుండి పసుపు ధరలు అంచలంచెలుగా పెరుగుతూ 10,000 నిలకడగా నమోదు అవుతున్నాయి. దీంతో యార్డుకు పసుపు పంట అమ్మకాలు జోరుగసాగాయి.పసుపు ధరలలో పెరుగుదల ఉండటంతో రైతులు తమ పంటను అమ్ముకునేందుకు యార్డుకి అధికం వచ్చారు.గత ఏడాది ఆరంభం నుంచి పసుపు ధరలు కొంచెం కొంచెంగా పెరుగుతూ ఆగస్టు నెలలో 11వేలకు చేరింది. అక్టోబర్ నెలలో నిలకడగా 10వేలకి దగరలో నమోదయ్యాయి.కొన్నినెలలు ధరలు నిలకడగా కొనసాగినప్పటికీ 2025 ఆరంభం నుండే తగ్గుదలతో ప్రస్తుతం 8వేలు నిలకడగా నమోదు అవుతున్నాయి.అదే విధంగా పసుపు మార్కెట్ యార్డులో పసుపు అమ్మకాలు గత మూడేళ్లతో పోల్చితే గత ఏడాది అధికంగా జరిగడం కొసమెరుపు.గత మూడేళ్లలో పసుపు అమ్మకాలను పరిశీలిస్తే 2021-22 సంవత్సరానికి గాను 55వేల 141 క్వింటాళ్ల పసుపు అమ్మకాలు జరిగాయి.ఈ ఏడాది పసుపు ధరలు రూ.4500 నుంచి 7వేల వరకు పలికాయి. 2022-23 సంవత్సరానికి గాను 76 వేల209 క్వింటాళ్ల పసుపు అమ్మకాలు జరిగాయి. పసుపు ధరలు రూ. ఐదువేల నుంచి 6వేల వరకు నమోదయ్యాయి. అదేవిధంగా 2023 %-% 24 సంవత్సరంలో ధరలు 6వేల 8వేల మధ్య ఉండగా, పంట



88047వేల క్వింటాళ్ల వరకు పసుపు అమ్మకాలు జరిగాయి.2024-25 సంవత్సరములో 10వేలతో అమ్మకాలు కొనసాగుతుండగా ప్రస్తుతం షుమారుగా 96వేల క్వింటల్ అమ్మకాలు జరిగాయి.గత రెండు సంవత్సరాలతో పోలిస్తే 2023,2024లో కంటే అమ్మకాలు ఎక్కువగా జరిగినట్టు అధికారిక లెక్కల ద్వారాతెలుస్తుంది.ధరలు 10వేలు నమోదు కావడం, రైతుకి ఊరటనివ్వడంతో మరింతగా పసుపు అమ్మకాలు జరిగినట్లు తెలుస్తుంది. అయితే ప్రస్తుతం ధరలు మళ్ళీ తగ్గడంతో అమ్మకాలు కొంతమేర తగ్గాయి

లియార్డ్ కి రానున్న కొత్త పంటలి

మార్కెట్ యార్డ్ కి మార్చి చివరిలో లేదా ఏప్రియల్ మొదటి వారంలో కొత్త పంట యార్డ్ కి రానుంది. కొత్త పంట వచ్చే సమయంలోనైనా పసుపు ధరలు పెరగాలని అన్నదాత లు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే గత ఏడాది వచ్చిన వరదలతో నది పరివాహక లంక గ్రామాల్లో సాగుచేసిన పసుపు పంట పూర్తిగా దెబ్బతినడంతో పసుపు ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.ఈ ఏడాదిలోనైనా పంటకి మంచి ధర రావాలని అన్నదాతలు వేడుకొంటున్నారు.


# టన్నెల్‌లో కన్నీళ్లు

- ఎనిమిది మంది ఆనవాళ్లు గుర్తింపు
- మట్టి దిబ్బ కింద నలుగురు.. టన్నెల్ బోరింగ్ మిషన్ కింద మరో నలుగురు!
- జీపీఆర్ పరికరం సహాయంతో ఐదు లోకేషన్లలో మెత్తటి వస్తువులు
- ఆదివారం నలుగురి వెలికితీత
- సోమవారం వరకు మరో నలుగురు..
- చనిపోయి ఉండొచ్చు!
- అధికారికంగా ప్రకటించని ప్రభుత్వం
- టన్నెల్ బయట అంబులెన్స్‌లు
- బాధిత కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు
- నిద్రాహారాలు మాని 300 మందికిపైగా సహాయక చర్యలు
- ఆనవాళ్లు కనిపించిన చోట తవ్వకాలు : మంత్రి జూపల్లి

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో ఎట్టకేలకు ఆ ఎనిమిది మంది ఆనవాళ్లు తెలిశాయి. అయితే, వారిని బయటకు తీసుకురావడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. టన్నెల్‌లో మనుషులు ఉన్నట్టు ఆనవాళ్లు కన్పించిన చోట తవ్వకాలు జరుపుతున్నట్టు తెలిపారు. గల్లంతైన వారి ఆచూకీ గుర్తింపులో పురోగతి ఉందని, ఇప్పటికే నలుగురు ఆచూకీ లభించిందని, వారిని ఆదివారం రాత్రి వరకు బయటకు తీసుకొచ్చే అవకాశం ఉందని తెలిపారు.

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో 5-8 మీటర్ల మట్టిదిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు ఉన్నట్టు స్కానింగ్‌లో కన్పించాయని, మరో నలుగురు టీబీఎం మిషన్ సమీపంలో ఉండే అవకాశం ఉందని మంత్రి జూపల్లి అన్నారు. మిషన్‌ను కట్ చేసి తునకలు బయటకు పంపుతున్నామని తెలిపారు. ఇది పూర్తయితే మిగతా నలుగురి ఆచూకీ లభించే అవకాశాలున్నాయన్నారు. సోమవారం వరకు మిగతా వారిని తీసుకురావడం జరుగుతుందన్నారు.



లేకపోతే మరికొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు. పేరుకుపోయిన మట్టిని తవ్వి బయటకు పంపుతున్నామని, లోపల ఎంత ప్రమాదకరంగా ఉంటుందో అక్కడికి వెళ్తే తెలుస్తుందని అన్నారు. కాళేశ్వరంలో 200 కిలోమీటర్ల సొరంగం తవ్వామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అంటున్నారు.. మరి పదేండ్లలో ఎస్ఎల్‌బీసీలో 20 కిలోమీటర్ల టన్నెల్ ఎందుకు తవ్వలేదని ప్రశ్నించారు. గత పదేండ్లలోనే దీన్ని పూర్తి చేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదేమో అని అన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కార్మిక కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిందిపోయి ప్రతిపక్షాలు మరింత దిగజారుడుగా మాట్లాడటం భావ్యం కాదన్నారు. కార్మికులను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని చెప్పడం సరికాదన్నారు. మూడు షిప్టులలో 300 మందికి పైగా తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని సహాయక పనులు చేస్తున్నారని, మరికొందరు ప్రమాదంలో చిక్కుకోకూడదనే జాగ్రత్తగా ముందుకెళు న్నామని చెప్పారు.

**ఆపరేషన్‌కు తెర..**

టన్నెల్‌లో ఎనిమిది రోజులుగా రెస్క్యూ టీంల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కొలిక్కి వచ్చింది. గత శనివారం ఉదయం 8.30 గంటలకు జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది సొరంగంలో చిక్కుకున్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, సౌత్‌సంటర్ రైల్వే, ఆర్మీ, హైడ్రా, ర్యాట్ మైనర్స్, ఎల్‌అండ్‌టీ, నవయుగ, అమెరికా రాబిన్ కంపెనీల బృందాలు షిఫ్టులలో సుమారు 300 మందికిపైగా తీవ్రంగా శ్రమించి ఆపరేషన్ చేపట్టారు. 14 కిలోమీటర్ల సొరంగంలో రెస్క్యూ టీంలు 13.50 కిలోమీటర్ల వరకు పోయాయి. ఆ తర్వాత నల్లమల గుట్టల నుంచి వచ్చే నీరు, మట్టి పేరుకుపోవడంతో మరో అర కిలోమీటరు ముందుకు పోవడం కష్టంగా మారింది. అక్కడే 9.2 మీటర్ల వెడల్పు ఉన్న టన్నెల్‌లో ఐదున్నర అడుగుల ఎత్తులో బురద, మట్టి పేరుకున్నది. టీబీఎం మిషన్‌తో గ్యాస్ కట్టర్లతో తునకలు చేసి పైపులతోపాటు ఇతర సామగ్రిని బయటకు పంపారు. అయితే శుక్ర, శనివారం సాయంత్రానికి జీపీఆర్ మిషన్ పరికరంతో స్కానింగ్ చేయగా.. ఘటనా స్థలంలో ఎన్‌జీఆర్‌ఐ నిపుణులు డీ కోడ్ చేశారు. రేడియో తరంగాల ద్వారా భూగర్భంలోని వస్తువుల అవశేషాలను ఇది గుర్తించింది. టీబీఎంతోపాటు ఇతర ప్రదేశాల్లో మనిషి ఆనవాళ్లు కనిపించినట్టు సహాయక బృందాలు తెలిపాయి.

సొరంగం చివర మిషన్ ఉన్న ప్రాంతంలో నీరు ఉబికి వస్తోంది. దీంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. అయినా సిబ్బంది శ్రమటోడ్చి బురదను తీస్తూ.. నీటిని బయటకు పంపిస్తూ కార్మికులను బయటకు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. అయితే, 14 కిలోమీటర్ల సొరంగంలో ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకోవడమే సాహసం అని చెప్పొచ్చు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించడం పట్ల ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. అయితే, గల్లంతైన వారిలో గుర్తించిన నలుగురిని ఆదివారం బయటకు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచారు. మరో నలుగురిని ఆదివారం రాత్రి లేదా సోమవారానికి బయటకు తీసుకొస్తామని అంటున్నారు. ఇందులో అందరూ చనిపోయి ఉంటారని అంటున్నారు. అధికారికంగా బయటకు చెప్పకున్నా.. అనధికారికంగా బాధిత కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేసినట్టు తెలుస్తోంది. టన్నెల్ బయట కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి.

**సొరంగంలో చిక్కుకున్న కార్మికుల వివరాలు**

ఉత్తరప్రదేశ్‌కు చెందిన పీఇ మనోజ్‌కుమార్(50). ఇతను 16 ఏండ్లుగా వివిధ ప్రదేశాల్లో సొరంగం పనులు చేశారు. అదే రాష్ట్రానికి చెందిన ఎఫ్ఇ శ్రీనివాస్(40) వీరు సొరంగం పనుల్లో నిష్ణాతులు. వీరు సొరంగం పనుల్లో ఇంజినీయర్లుగా పనిచేస్తున్నారు. జార?ండ్‌కు చెందిన సందీప్ సాహు, జటాక్స్ సంతోష్ సాహు, అనూజ్‌సాహు, సన్నీ సింగ్, గురుప్రీత్ సింగ్ (మరొకరి పేరు తెలియాల్సి ఉంది) ప్రమాదంలో చిక్కుకుని బురదలో కూరుకుపోయారు.

సమగ్ర న్యాయ విచారణ జరిపించాలి

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోయినట్టు తెలుస్తోంది. దీనిపట్ల ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలి. పనులు చేస్తున్న సమయంలో ముందస్తు జాగ్రతలు తీసుకుంటే ఇటువంటి ప్రమాదాలు జరిగేవికావు. ఆపరేషన్ పూర్తి చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలి. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కంపెనీ యాజమాన్యాలు పరిహారం చెల్లించాలి.

## ప్రతి సోమవారం ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ కార్యక్రమం

**రైతులు,ప్రజలుఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్**



**అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో**

రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రతి సోమవారం మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో 10 గంటల నుండి 2 గంటలు సమయంలో నిర్వహించబడునని..ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారుల సమక్షంలో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడునని రైతులు ప్రజలందరూ వారి యొక్క భూ మరియు ఇతర ఇద్దరు సమస్యల పరిష్కారం కొరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా దరఖాస్తు చేసుకోని..అందుకు తగిన రసీదు పొంది నిర్ణీత కాల వ్యవధిలో మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవద్దు గలరని ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు పిలుపు**
**కూటమి నాయకులతో ఆరోగ్య కేంద్రం పరిశీలన**



**అక్షర విజేత, దేవరపల్లి**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అభివృద్ధికి దాతలు ముందు రావాలి అని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు కూటమి నాయకులతో కలిసి దేవరపల్లి ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ అభివృద్ధిలో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరింతగా అభివృద్ధి చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామని పేర్కొన్నారు త్వరలో దేవరపల్లి ఆరోగ్య కేంద్రాన్ని భవనాన్ని నిర్మిస్తామని పేర్కొన్నారు ఆసుపత్రి భవనాన్ని పరిసరాలను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు, ఆంద్రు అనిల్, కొయ్యలమూడి చినబాబు, గన్ని మని హరికృష్ణ,, సుంకర దుర్గారావు, ఉప్పులూరు రామారావు, గద్దె సుబ్రమణ్యం,, యాగంటి వెంకటేశ్వరరావు, వైద్యాధకారి సాంబశివరావు, సిబ్బంది, ఆశ వర్కర్లు, ఎన్డీఏ కూటమి లీ నాయకులు పాల్గొన్నారు.

## 33 సంవత్సరల గురు పట్టాభిషేకం సాతులూరి అంతయ్య



**అక్షర విజేత జీలుగుమిల్లి**

గురుత్వం ఎంతో పవిత్రమైనదని, దర్భగూడెం పీటర్ అండ్ పౌలు విచారణ గురువులు సాతులూరి అంతయ్య అన్నారు. సహాయ గురువులు హృదయ రాజు మాట్లాడుతూ.. విచారణ గురువులు అంతయ్య 33 సంవత్సరల గురు పట్టాభిషేక వార్షికోత్సవాన్ని దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువుగా అనేక మంది విశ్వాసులకు దేవుని సువార్తను అందించారని చెప్పారు. దేవుడు ఇచ్చిన అభిషేక వరంతో అంతయ్య ఆయన సేవలో ముందుకు సాగాలన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దివ్య బలిపూజలను సమర్పించారు. విచారణ గురువు అత్తయ్య మాట్లాడుతూ.. 33 సంవత్సరాలుగా గురుత్వంలో గడపడం దేవుని ఆశీర్వాదమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ వినయ, ప్రిన్సిపాల్ అమల, సిస్టర్ ఫాతిమా, సిస్టర్ ప్రేమలత, సంఘ పెద్దలు , కె.ప్రకాశం, బి. బాలస్వామి, డి. రవి డి.కన్నయ్య, మహిళలు ఉపదేశి జి.రాంబాబు, గ్రామాల ఉపదేశిలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరం ఆ గ్రామం..





**అక్షర విజేత ఉదయగిరి..**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ నల్లారెడ్డి పల్లి గ్రామం 60 కుటుంబాల నివాసం, 150 మంది జనాభా, కనీసం మంచినీటి వసతి కానీ, గ్రామంలో రోడ్డు వసతి కానీ లేవు. ఆ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి కూడా పూర్తికాని వైనం. కేవలం ఈ గ్రామంలో ప్రజలు ఎలక్షన్ అప్పుడు మాత్రమే గుర్తుకు రావడం విచిత్రం. అధికారుల చుట్టూ తిరిగిన నాయకులు చుట్టు తిరిగిన ఒక్క సీసీ రోడ్డు గానీ మంచినీటి సౌకర్యం కానీ ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడం బాధాకరం. ఇటీవల జల్జీవన్ మిషన్ ద్వారా పంచాయతీలోని మిగతా గ్రామాలకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసిన ఈ గ్రామానికి మంజూరు అయిన కొందరి స్వార్థాల వల్ల ఆగిపోవడం బాధాకరమని ఇకనైనా అధికారులు స్పందించి మా గ్రామానికి కనీస వసతులు కల్పించాలని కోరుతున్నారు..

# యువత సేవాభావంతో రాజకీయాల్లోకి రావాలి







**అక్షర విజేత ఉదయగిరి..**

పుట్టి పెరిగిన ఊరికి సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టం అని ఉన్నత చదువులు చదివి వ్యాపారంలో స్థిరపడి పురిటి గడ్డ నే మరిచి నేటి రోజుల్లో వ్యాపార రంగంలో స్థిరపడ్డ తరువాత వచ్చిన లాభంలో ఎంతో కొంత పురిటిగడ్డ కోసం వెచ్చించే ఓ యువకుడి మనోభావం అక్షర విజేతతో పంచుకోవడం జరిగింది.. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం కాటేపల్లి గ్రామం పోలు హరికృష్ణ రెడ్డి వ్యాపారరీత్యా నెల్లూరులో స్థిరపడిన పంచాయితీలో క్రికెట్ పోటీలు పెట్టడం, మహిళలకు ముగ్గులు పోటీ పెట్టడం, ప్రధానంగా విద్య వైద్యంపై దృష్టి పెట్టడం అభినందనీయం. పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర , గణతంత్ర దినోత్సవం నాడు మరియు పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు నోట్ బుక్స్ , పెన్నులు మరియు ప్యాడ్లు అందించడం పంచాయతీలో అత్యాధునికమైన ప్రముఖ డాక్టర్లచే హెల్త్ క్యాంపులు నిర్వహించడం వారికి ఉచిత మందులు ఇవ్వడం హర్షించదగ్గ విషయం. రాబోయే రోజుల్లో పంచాయతీ ప్రజలకు విద్యా వైద్యం పట్ల మరింత శ్రద్ధ వహిస్తానని, ప్రత్యక్ష ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసే ఆలోచన ఉన్నట్టు చెప్పారు. భగవంతుడు అవకాశం ఇస్తే పంచాయతీ ప్రజలకు ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులు సైతం వెచ్చించి పంచాయతీని మౌలిక వసతుల కల్పనలో మండలంలోని ఉన్నత పంచాయతీగా తీర్చిదిద్దే ప్రణాళికలు తన వద్ద ఉన్నవని తెలిపారు.. చిన్న వయసులోనే సేవా కార్యక్రమాల ద్వారా గుర్తింపు పొందిన హరికృష్ణ రెడ్డి ముందు ముందు మరింత ఎత్తు ఎదగాలని స్నేహితులు సన్నిహితులు ప్రజలు కోరుకుంటున్నారు...

# 9వ రోజుకు చేరిన పిపికుంట గుడిశ వాసుల రిలే నిరాహార దీక్షలు

**రెవిన్యూ అధికారులు ఇండ్ల పట్టాలపై నిర్దిష్ట హామీ ఇవ్వకపోతే జిల్లా వ్యాప్త ఉద్యమం గా మలుస్తాం. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ హెచ్చరిక**







**అక్షరవిజేత బద్వేల్ నెల్లూరు బ్యూరో :**

గోపవరం మండలం పి.పి కుంట వద్ద నివసిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని మౌలిక సౌకర్యాలు కల్పించాలని రెవిన్యూ అధికారుల కవ్వింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 9 వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిలువు నీడలేని పేదలు తన సంవత్సరం పైబడి ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా ఇక్కడ చిన్నపాటి గుడిసెలు రూములు వేసుకొని జీవనం సాగిస్తుంటే అలాంటివారికి గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని కనీసం ఈ ప్రభుత్వంలో అయినా న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని ఏడు రోజులుగా ఒక పూట భోజనం చేయకుండా దీక్ష పూనుకుంటే అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని దీక్షా శిబిరాల దగ్గరికి వచ్చి హామీ ఇవ్వకపోతే ఈ దీక్షలను ఆర్డీవో కార్యాలయం దగ్గరికి మార్చి 48 గంటల దీక్ష పునుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పి .ప్రభాకర్ మహిళా సమాఖ్య నాయకురాలు విజయమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఖాదర్ బాషా, శాఖా కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు గురయ్య లక్ష్మమ్మ కే . పెంచలయ్య పాల్గొన్నారు.

# మేము మైనర్స్ - బైక్ రైడర్స్

## డోంట్ కేర్ తగ్గేదేలే అంటున్న ప్యాపిలి కుర్రాళ్ళు...



అక్షర విజేత,ప్యాపిలి:

స్కూల్ పిల్లలు , మైనారిటీ తీరని ఇంటర్మీడియట్ స్థాయి పిల్లలు సైతం అత్యంత వేగవంతమైన బైక్లు, నడుపుతున్నారు. పిల్లలకు వాహనాలను ఇవ్వకుండా అడ్డుకోవాల్సిన తల్లిదండ్రులే వారి డ్రైవింగ్ చూసి గర్వంగా భావిస్తున్నారు. కానీ.. ముంచుకొచ్చే ప్రమాదాన్ని గుర్తించడం లేదు.

పట్టణంలోని మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ మమ్మల్ని ఎవరు ఆపేది తగ్గేదే లే అంటూ వాహనాలు నడుపుతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలతో అధికారులు తల్లితండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వద్దని అధికారులు అవగాహన కల్పిస్తున్నప్పటికీ మార్పు కనిపించట్లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలిసి తెలియని వయసులో వేగంగా నడుపుతూ హీరోలా ఫీలవుతున్నారు. అడ్డు అదుపు లేకుండా దూసుకెళ్తున్నారు. ఉదయం విద్యార్థినిలు పాఠశాల వెళ్లే సమయంలో ఇష్టా రాజ్యాంగ వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతూ,తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చుతున్నారు.

# శ్రీ శ్రీ శ్రీ గుబ్బల మంగమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



గోపాలపురం అక్షర విజేత,

మండలంలోని గుడ్డిగూడెం గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీ గుబ్బల మంగమ్మ అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. గుడ్డిగూడెం నుండి కొవ్వూరు పాడు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన మామిడి తోటలో ఈ ఆలయాన్ని నిర్మాణం గావించారు. ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం 6 గంటల నుండి శాస్త్రోక్తంగా పండితుల వేదమంత్రాలు నడుమ కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా విఘ్నేశ్వర పూజ, పుణ్య హవాచన, పంచ గవ్య ప్రార్థన, దీక్ష ధారణ, జలాధివాసము, క్షీరాధివాసము, ధాన్యాధివాసము వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం గణపతి పూజ, పుణ్య హవాచనంతో పూజ ప్రారంభమైంది. అనంతరం ఉదయం 11 గంటల 20 నిమిషాలకు అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, శిఖర ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. అనంతరం మహా పూర్ణాహుతి, సర్వదర్శనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బ్రహ్మశ్రీ ఆనంద శివాచార్య అర్చకత్వంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. కొవ్వూరుపాడు, గుడ్డిగూడెం గ్రామాలకు చెందిన భక్తులు, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే హోమం చుట్టూ ప్రదక్షిణలు చేసి హోమ ద్రవ్యాలను హోమ గుండాలలో వేశారు. అలాగే అక్కడ చెట్టు కింద ఉన్న శిలావద్ద ముత్తైదువులు, పిల్లలు లేనివారు ప్రత్యేక పూజలు చేశారు. తమకు సంతాన భాగ్యం కలిగించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఇది ఇలా ఉంటే ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ గ్రామాలు బంధువులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా ఇంటి ఆడపడుచులు తమ కుటుంబీకులు బంధువులతో స్వగ్రామాలకు రావడంతో పండుగ వాతావరణం నెలకుంది. గ్రామాల్లోని వీధులు బంధువుల రాకపోకలతో నిండిపోయాయి. ఈ సందర్భంగా ఆడ పడుచులకు పుట్టింటి వారు నూతన వస్త్రాలు బహుకరించారు. అయితే ఈ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. దేవరపల్లి సిఐ నాగేశ్వర్ నాయక్, గోపాలపురం దేవరపల్లి ఎస్సైలు సతీష్ కుమార్, సుబ్రహ్మణ్యం తమ సిబ్బందితో ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవ కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. అమ్మవారి ఆలయం వద్ద దర్శనం, అన్నదానం కోసం భక్తులు బారులు తీరారు. పోలీసు అధికారులు దగ్గరుండి భక్తులకు క్యూలైన్ ద్వారా దర్శనం చేయించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు హాజరై అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.



# స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్ర బడ్జెట్ తోట సీతారామలక్ష్మి

అక్షరవిజేత,భీమవరం:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ని ర్మాణం ఆర్థికవృద్ధి లక్ష్యంగా రూ 3,22,359 కోట్లతో ప్రవేశపెట్టిన ఏపీ వార్షిక బడ్జెట్ ప్రజా ఆకాంక్షలకు అనుకూలంగా ఉన్నదని టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి తెలిపారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తి స్థాయి బడ్జెట్లో అభివృద్ధి సంక్షేమ హామీల అమలుకు సమ ప్రాధాన్యతనిచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేయడం జరిగిందన్నారు.వైసీపీ చేసిన విధ్వంసాల నుండి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్లను క్లిష్ట పరిస్థితుల సమస్యల అధిగమించి పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ను రూపొందించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబులకు ధన్యవాదాలు తెలిపారు.పేద మధ్యతరగతి ప్రజల అంశాలకు అనుగుణంగా బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ రైతులు మహిళల కొనుగోలు శక్తి పెరిగేలా ప్రాంతీయ అసమానతలను అధిగమించేలా అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యమిచ్చే విధంగా రాష్ట్ర బడ్జెట్ ఉండడం ఆనందదాయకం అన్నారు.గత ప్రభుత్వ దుర్మార్గపు పన్నులను తొలగిస్తూ కొత్త పన్నులను విధించకుండా రాష్ట్ర రెవెన్యూ సమకూరేల మూలధన వ్యయానికి అధిక శాతం నిధులు కేటాయించారన్నారు. 2014-19 మధ్య



టీడీపీ ప్రభుత్వాం మూలధన వ్యయం 59% ఖర్చు చేస్తే తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2019-

24 మధ్య కేవలాం 22% ఖర్చు చేసిందని జగన్ పాలనలో మూలధన

వ్యయం 60% తగ్గిందని తెలిపారు.

ఎన్టీఆర్ భరోస కోసాం రూ.27,518 కోట్లు, తల్లికి వందనం పథకం కోసం రూ.9407 కోట్లు,

అన్నదాత సుఖీభవకు రూ.6300 కోట్లు, పోలవరానికి రూ.6705 కోట్లు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్స్ కోసం రూ.3377 కోట్లు,ఎస్సీ ఎస్టీల విద్యుత్ కోసం

రూ.400 కోట్లు,రహదారుల నిర్మాణం కోసం రూ.4220 కోట్లు,విద్యుత్ శాఖకు 13600 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల అమలుకు నిధులు కేటాయించడంతో రాష్ట్ర ప్రజానీకం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# ఘనంగా దేవరపల్లి తాసిల్దార్ ఉద్యోగ విరమణ అభినందన సభ



అక్షర విజేత, దేవరపల్లి

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం దేవరపల్లి తాసిల్దారుగా పనిచేసిన కే రాజ్యలక్ష్మి పదవీ విరమణ అభినందన కార్యక్రమాన్ని స్థానిక కరుటూరి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు అనంతరం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్ రాజు ఎన్ డి ఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆండ్రూ అనిల్, కొయ్యలమూడి చినబాబు సుధారాణి, గని మని హరికృష్ణ, సుంకర దుర్గారావు, ఉప్పులూరు రామారావు, ముళ్ళపూడి దొరాజి చౌదరి, గద్దె సుబ్రహ్మణ్యం, సుదురు మాటి శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు, సిబ్బంది తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీసుల అకస్మిక తనిఖీ -కంగారుపడ్డ గణపతి నగర్ వాసులు



అక్షర విజేత గోపాలపట్నం:

"టక్" "టక్" "టక్ " వీదులలో పోలీసుల బూట్లు చప్పుడు,అప్పుడే పడకుని లెగుస్తున్న జనం,విధుల్లో భాగంగా వీధుల్లో కార్డెన్ సెర్చ్ కొనసాగిస్తున్న పోలీసులు,గందరగోళం లో జనం ఏమయింది అంటూ తమలో తామె చర్చించుకోవటం,ఆందోలనతొ ఒకర్ని ఒకరు ప్రశ్నించుకోవటం,ఈ సంఘటన పశ్చిమ నియోజకవర్గం కొత్తపాలెం దరి గణపతినగర్ లొ ఆదివారం తెల్లవారుజామున జరిగింది, గోపాలపట్నం పోలీసులు తమ విధులు లొ బాగంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు,ఈ సందర్భంగా గణపతినగర్ లొ ఇంటింటికీ తిరిగి ద్విచక్రవాహనాలను తనిఖీ చేశారు,సరైన పత్రాలు లేని,నెంబర్ ప్లేట్లు లేని,ఉన్నా సరిగ్గా లేనివి,వాహన యజమాని దగ్గర కాకుండా వేరె వ్యక్తి దగ్గర ఉన్న వాహనాలను, స్వాధీనం చేసుకున్నారు,అయితె ఈ తతంగం అంతా వేకువజామున ఆరుగంటల కె మొదలెట్టి ఇంటి తలుపులు తట్టి పడుకున్నవారిని లేపి మరీ తనిఖీలు చేయటం కరెక్ట్ కాదని,ఈ విధంగా తెల్లవారుజామున పోలీసులను వీదులలొ చూడటంతో ఏం జరిగిందో అని ఆందోళనకు గురయ్యామని,ఇది ఎంతవరకూ సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# మంగళగిరి మండలం కాజా టోల్ ప్లాజా వద్ద మంగళగిరి రూరల్ పోలీసు వారు వాహనల తనిఖీలు



అక్షర విజేత మంగళగిరి....!

ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించవలెను ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించరాదు. ఇతర వాహనాల నడిపేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించవలెను, అలానే వాహనాలను అతివేగంగా నడపరాదని గ్రామ ప్రజలకు తెలపడం అయినది దీనిలో భాగంగా మంగళగిరి మండలం టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేయగా పై నిబంధనలను ఉల్లంఘించిన వారికి జరిమానా విధించడం జరిగినది కావున ప్రజలందరూ గమనించగలరు



## గాయబడిన బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే అంజిబాబు



అక్షరవిజేత,భీమవరం :

భీమవరం గునుపూడి రథోత్సవంలో కరెంట్ స్ధంభం పడి గాయబడిన బాదితురాలిని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పరామర్శించారు. భీమవరం హాస్పటల్ లో చికిత్స పొందుతున్న బండి రాజేశ్వరిని ఎమ్మెల్యే అంజిబాబు పరామర్శించారు. చికిత్స విషయాలను ప్రమాద ఘటన విషయాలను వారి బంధువులను అడిగి తెలుసుకున్నారు.



## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

**బాధితులకు నిత్యవసర వస్తువులు, నగదును అందించిన ఎమ్మెల్యే అంజిబాబు...**





అక్షరవిజేత,వీరవాసరం:

అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం రాయకుదురు గుడాల వారి వీధిలో షార్ట్ సర్క్యూట్ తో తోట రాంపండు తాటాకిఇల్లు శుక్రవారం అగ్నికి ప్రమాదానికి గురైంది. సంఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే అంజిబాబు అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించారు. అండగా ఉంటామని, సహాయ సహకారాలను అందిస్తామని అన్నారు. అనంతరం దాతల సహకారంతో నిత్యవసర వస్తువుల సరుకులు నగదు ను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బధిర టీ20 క్రికెట్ పోటీలకు 16 మంది ఎంపిక...

ఎంపికైన క్రీడాకారులను అభినందించిన జిల్లా బధిర క్రికెట్ అసోసియేషన్



అక్షరవిజేత,భీమవరం :

7వ జాతీయస్థాయి బధిర (మూగ చెముడు) టీ20 క్రికెట్ పోటీలకు 16 మంది ఎంపికయ్యారని జిల్లా బధిర క్రికెట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు రంగసాయి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ తాతారావు తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన 16 మంది బధిర క్రీడాకారులు ఏప్రియల్ 19 నుంచి 25 వరకు హర్యానా కాచపూర్ గురుగామ్ లో బధిర క్రికెట్ టీ20 పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆదివారం భీమవరం వెంకట్రామ ధియేటర్ లో జరిగిన సమావేశంలో వివరాలను తెలిపి ఎంపికైన వారికి అభినందనలు తెలిపారు. ఇటీవల భీమవరం డిఎన్నార్ క్రీడా మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి టీ20 క్రికెట్ పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారుల్లో 16 మంది జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు అర్హత సాధించారని తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు జాతీయస్థాయిలో కూడా రాణించాలని కోరుకుంటున్నామని అన్నారు.ఆర్గనైజింగ్ వైస్ చైర్మన్ టీ రాము, కోశాధికారి జి రామచంద్ర రావు, బి హెచ్ రవికుమార్ రాజులు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌కు అందరి సహకారం కావాలని కోరారు.

## వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం




అక్షర విజేత , ప్రత్తిపాడు ప్రతినిధి:

ఏలేశ్వరం మండలంలోని లింగంపర్తి గ్రామంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో రాజమండ్రి బుద్ధుడు హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత నేత్రవైద్య శిబిరం ఏర్పాటు చేశారు.మాజీ జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు,అడ్డూరి కోటేశ్వరరావు స్థానిక కూటమి నాయకులు శ్రీధర్, ఈశ్వరుడు,వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావులతో కలిసి ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.డాక్టర్లు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు,చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు.పలువురు మహిళలు వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవలనుకొనియాడారు.ఈసందర్భముగా అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు, మాట్లాడుతూ నేత్ర వైద్య శిబిరాలు మండల పరిధిలో ప్రతీ గ్రామంలో నిర్వహిస్తున్నామని,దానిలో భాగంగా గురువారం లింగంపర్తి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సుమారు వందమంది కంటి పరీక్షలు చేయించుకోగా 25 మందికి కంటి శుక్లాలు ఆపరేషన్ నిమిత్తం రాజమండ్రి బుద్ధుడు ఆస్పత్రికి పంపించడం జరుగుతుందని తెలిపారు.అత్యవసర సమయాల్లో ఎవ్వరికీ బ్లడ్ అవసరం వచ్చినా ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉంటామని అన్నారు.తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి వివేకానంద సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి కార్యదర్శి కదలి సత్యనారాయణ,సభ్యులు సారాశ్రీను, వెలుగుల సూరిబాబు,గొంతురెడ్డి బుజ్జి,కర్రి బాబులు,నరసారావు చిక్కాలఅబ్బాయి,వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల టిడిపి నాయకులు మరియు దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజు దేశాయ్



అక్షర విజేత ఎమ్మిగనూరు (నందవరం)

నందవరం మండలంలోని మాచాపురం గ్రామంలో అగోలి గాంగేయుడు కుమారుడి వివాహానికి హాజరైన నందవరం మండల టిడిపి నాయకులు మరియు దేశాయ్ నెట్వర్క్ అధినేత శ్రీ గురురాజ్ దేశాయ్ , టిడిపి సినియర్ నాయకుడు మాజీ సర్పంచు రామన్న గౌడ్, గ్రామ వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు కోటేశ్వర రావు , దేశాయి యూత్ అద్యక్షుడు సాదిక్ , శివ, సలీం, డానియల్, గ్రామ వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు పెద్ద తిమ్మయ్య, శ్రీను, హనుమన్న, యూత్ సభ్యులు, టిడిపి కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి స్త్రీ ఒక శక్తి స్వరూపిణి,సృష్టికి ప్రతి సృష్టి మహిళ



### భీమవరంలో ప్రారంభమైన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు

అక్షరవిజేత,భీమవరం :

ప్రతి స్త్రీ ఒక శక్తి స్వరూపిణి అని, సృష్టికి ప్రతి సృష్టి మహిళా అని ప్రభుత్వ కేడీఎస్ పిడి లక్ష్మీకాంతం అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆదివారం పిఎస్ఎం బాలికొన్నత పాఠశాలలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. లక్ష్మీకాంతం మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు మహిళల కట్టు బొట్టు నడవడికకు నిదర్శనమని అన్నారు. 40 ఏళ్లుగా మహిళ దినోత్సవ వేడుకలను వారోత్సవాలుగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అధ్యాపకురాలు జేడిగుంట సునీత, నాచు శ్రీవల్లి, మహిళ పోలీస్ హెడ్ ఎండి షేహానాజ్, ఎండి సరోజినీ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, బాల్య వివాహాలు అనార్ధమని మహిళలపై ఘటనలు బాధాకరమని, ఇటువంటి ఘటనలను ప్రతిఘటించాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ వరకు మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తామని, రంగవల్లులు పోటీలు, మహిళ సాధికారత పై అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం వారణాసి రాధాకృష్ణ, కలిగోట్ల గోపాలశర్మ, ఉపాధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులను గుర్తించి రికార్డులు ఆధునీకరించేందుకే రీసర్వే నిర్వహించటం జరిగింది

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...





**అక్షరవిజేత,తాడేపల్లిగూడెం:**

తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెంలో రీ సర్వే గ్రౌండ్ ట్రూతినింగ్ పనులను, సరిహద్దుల మ్యాపులను శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నేలపైన వేసిన బరకం పై కూర్చుని రైతులతో రీ సర్వే గ్రామసభలో పాల్గొన్నారు. తొలుత రైతులతో మాట్లాడుతూ రీ సర్వే ప్రయోజనాలను వివరించి, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అధికారులు



సంబంధించి రైతులు అధికారులకు సహకరించాలని అన్నారు. దస్తావేజులలో తప్పులు ఏమైనా ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులు గుర్తించి ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించటం జరుగుచుదన్నారు. సర్వే నిర్వహించే ముందు భూ యజమానులకు తెలియజేయాలని వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు అభ్యంతరాలు ఏమైనా తెలియజేస్తే నమోదు చేసుకోవాలని అన్నారు. రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులను గుర్తించి రికార్డులు ఆధునీకరణ చేసేందుకు ప్రయోగాత్మకంగా తప్పులు లేకుండా సర్వే నిర్వహిస్తున్నారన్నారు. రైతులకు ముందుగా సమాచారం అందించిన తర్వాతే సర్వే నిర్వహించాలన్నారు. రైతులు అభ్యంతరాలను ప్రామాణికంగా తీసుకుని వాటిని నివృత్తి చేయాలని అన్నారు. కలెక్టర్ నవాబు పాలెం గ్రామంలో పేదల లేఔట్ ను పరిశీలించారు.ఎంతమంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేసుకున్నారు తదితర వివరాలను తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. స్థానిక మహిళలు మాట్లాడుతూ మంచినీటి సౌకర్యం కల్పించాలని, రహదారులు నియమించాలని తదితర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందిస్తూ దశలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచినీటి సదుపాయం ఏర్పాటుపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. లబ్ధిదారులను ప్రోత్సహించి గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలనీ గృహ నిర్మాణశాఖ అధికారుల ను ఆదేశించారు. ఈ-శ్రమ పోర్టల్ నందు అసంఘటిత కార్మికులను నమోదు చేయించాలి..గ్రామ పరిధిలోని అసంఘటిత కార్మికులను నూరు శాతం నమోదు చేయించాలని సచివాలయ ప్రజలకు ఉత్తమ సర్వీసులను అందించాలి.గ్రామంలో రిస్క్ ప్రెగ్నెన్సీలు ఏమైనా ఉన్నాయా అని వైద్య సిబ్బందిని ఆరా తీశారు. తల్లులు, గర్భవతులు, చిన్నారులలో రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎత్తు, బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భవతులకు నిర్ణీత కాలంలో తగిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందించాలన్నారు. వివిధ రకాల క్యాన్సర్లను గుర్తించడానికి చేస్తున్న సర్వేను త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో, గృహ నిర్మాణ శాఖ ఈఈలు బి.వెంకటరమణ, జి.పిచ్చయ్య, డిఈ వైవి వెంకటేశ్వరరావు, తహసిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో ఎం విశ్వనాథం, విలేజ్ సర్వేయర్ వినయ్ కుమార్, వీఆర్వో, ఏఎన్ఎంలు, సచివాలయం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

# పభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...





**అక్షరవిజేత,పెంటపాడు:**

శనివారం జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి పెంటపాడు మండలం పరమెల్ల జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. నేరుగా తరగతి గదిలోనికి వెళ్లి ఉపాధ్యాయుడు పిల్లలకు బోధిస్తున్న పాఠాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ కొంత మంది తల్లిదండ్రులు మిమ్మల్ని ప్రయోజకులను చేయాలని మిమ్మల్ని విడిచి విదేశాలకు వెళ్లారని, మరి కొంతమంది సింగిల్ పేరెంట్ గా ఉన్నారని వారి ఆకాంక్షలకు అనుగుణంగా మీరు బాగా చదివి మంచి భవిష్యత్తు పొందాలని సూచించారు. మీరు ప్రయోజకులైతేనే వారి కలలు కూడా ఆడుకోవాలని సూచించారు. వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా అని హెచ్ఎం ని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఆహార రుచి చూశారు. వంటలు బాగున్నా యని కితాబిచ్చారు.ఈ సందర్భంలో ఇంచార్జ్ హెచ్ఏం ఎన్.సూరి చంద్రరావు, తదితరులు ఉన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రాలయం టిడిపి పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి సోదరులు ఎన్.రఘునాథ్ రెడ్డి. ఎన్.రామకృష్ణ రెడ్డి



**అక్షర విజేత మంత్రాలయం**

మంత్రాలయం నియోజకవర్గం పరిధిలో మాధవరం మాజీ సర్పంచ్ ఎన్. రఘునాథ్ రెడ్డి. మాధవరం,మంత్రాలయం, చిలకలదోన, కొలమాన్ పేట,సులకేరి, బుడుములదొడ్డి ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన వివాహాలకు ఎన్. రామకృష్ణ రెడ్డి. జలవాడి లాలన్న .ఆంజనేయ కుమారుడు రంగస్వామి, హెచ్. మురవాణి సత్యన్న కుమారుడు అనుమేష్, ఎమ్మిగనూరు పట్టణం కల్లుగట్ల గ్రామనివాసి అయిన (ఎస్ఐ )రామకృష్ణ పెళ్లికి, ఆదోని టౌన్ వాల్మీకి జింక వెంకటేశ్వర్లు కుమార్తె సుధారాణి పెళ్ళికి, మాధవరం హనుమంతు కుమారుడు వీరేంద్ర వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్లివారి కుటుంబసభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికి శాలువా మరియు పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

